




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం, జనవరి 29, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




**శ్రీహరికోట నుంచి వందో ప్రయోగం.. నింగిలోకి దూసుకెళ్లిన రాకెట్**

2లో



**హైదరాబాద్ శివార్లలో**

**2 కొత్త ఐటీ పార్కులు**

పరిశ్రమలకు భూకేటాయింపులపై ప్రత్యేక పాలసీ

రూ.100 కోట్ల పెట్టుబడిపై'డ్యూ' సాఫ్ట్‌వేర్ ఆసక్తి

మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన డ్యూసాఫ్ట్ ప్రతినిధులు

2లో



**సంచలన మీర్‌పేట కేసులో గురుమూర్తి అరెస్ట్**

2లో



రూ.1.80 లక్షల కోట్ల పెట్టుబడులు..

# 14 నెలల్లో అతిపెద్ద విజయం

**దావోస్‌లో 25 సంస్థలతో ఒప్పందాలు కుదిరాయి**

**మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**కొందరు హైదరాబాద్‌పై అపోహలు సృష్టించేలా విష ప్రచారం చేశారు**

**రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మూలాలను దెబ్బతీసేందుకు కుట్రలు చేశారు**

**భారీ పెట్టుబడులతో వారి కుట్రలు పటాపంచలయ్యాయన్న సీఎం**

**ఫార్ములా-ఈ వ్యవహారంలో డబ్బులు కొల్లగొట్టి లండన్‌లో పెట్టుబడులు పెట్టారని ఆరోపణ**

హైదరాబాద్: 'తమ అనుచరులు, తమ దగ్గరున్న అక్రమ నిధులతో తెలంగాణ ప్రభుత్వం, హైదరాబాద్‌పై అపోహలు, అనుమానాలు సృష్టించేలా కొంతమంది విష ప్రచారం చేస్తూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మూలాలను దెబ్బతీసేందుకు కుట్రలు చేశారు. కానీ ప్రపంచ దిగ్గజ కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వంపై సంపూర్ణ విశ్వాసం ఉంచి రూ.1.80 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడంతో ఈ కుట్రలు, కుతంత్రాలు పటాపంచలయ్యాయి. మేము అధికారం చేపట్టిన 14 నెలల్లో ఇదో పెద్ద విజయం. అమెజాన్ రూ.60 వేల కోట్లు, సన్ పెట్రోకెమికల్స్ రూ.45 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందాలు చేసుకున్నాయి. మొత్తం 25 సంస్థలతో ఎంఓయూలు కుదిరాయి..' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. మంగళవారం సచివాలయంలో సహచర మంత్రులతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవలి దావోస్, సింగపూర్ పర్యటనల్లో వచ్చిన పెట్టుబడుల వివరాలను వెల్లడించారు.

**ప్రవీణ్‌కుమార్‌ది బానిస మనస్తత్వం**

'మేము స్వరాష్ట్రం, స్వదేశం, విదేశాల్లోని వారి దగ్గరున్న సొమ్మును పెట్టుబడులుగా మార్చి ఇక్కడ పరిశ్రమలు పెట్టిస్తే రాష్ట్ర ప్రభుత్వానికి పన్నుల ఆదాయంతో పాటు నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల లభిస్తాయనే ఉద్దేశంతో దావోస్‌కు వెళ్లాం. కానీ ఫార్ములా-ఈ రేసు వ్యవహారంలో రాష్ట్ర ప్రజల సొమ్మును కొల్లగొట్టి విదేశాలకు తరలించారు. ఇక్కడి డబ్బులు తీసుకెళ్లి లండన్‌లో పెట్టుబడులు పెట్టారు..' అంటూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపణలు చేశారు. ప్రజల సొమ్మును కొల్లగొట్టిన వారిపై తాము కేసులు పెట్టామని చెప్పారు. ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో తనపై బీఆర్ఎస్ నేత

(మిగతా 2వ పేజీలో)

# ఎన్నికల ముందు పథకాల డ్రామా

**నల్లగొండ రైతు మహాధర్నాలో ప్రభుత్వంపై కేటీఆర్ ధ్వజం**

**స్థానికసంస్థల ఎన్నికలు పూర్తయితే రైతు భరోసా బంద్ అవుతుందని వ్యాఖ్య**


**ఆరు గ్యారంటీల అమల్లో సీఎం రేవంత్‌ది మోసమేనంటూ మండిపాటు**

నల్లగొండ: స్థానికసంస్థల ఎన్నికలు వస్తుండటంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పథకాల డ్రామా ఆడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు మండిపడ్డారు. ఆ ఎన్నికలు పూర్తయితే రైతుభరోసా బంద్ అవుతుందన్నారు. మంగళవారం నల్లగొండ గడియారం సెంటర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు మహాధర్నాలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఎన్జీ కాలేజీ నుంచి గడియారం సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అక్కడే నిర్వహించిన మహాధర్నాలో కేటీఆర్ ప్రసంగించారు.

**మేం నాట్లకు ముందు.. కాంగ్రెస్ ఓట్లకు ముందు**

'రేవంత్‌కు.. ఎన్నికలప్పుడే పథకాలు గుర్తుకొస్తాయి. అవి పూర్తయితే పట్టించుకోరు. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు వస్తుండటంతో ఓట్ల కోసం కొత్త డ్రామా అడుతున్నారు. బీఆర్ఎస్ హయాంలో నాట్లకు ముందు రైతుబంధు ఇచ్చాం. కానీ రేవంత్ ప్రభుత్వం

(మిగతా 2వ పేజీలో)







# రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం కనిపించడం లేదు

**అన్ని పార్టీలూ ఉండాలనే మేం కోరుకుంటున్నాం**

**విధానపరంగా కేంద్రంతో కొట్లాడుతూనే ఉంటాం**

**చెన్నై కాంక్లేవ్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

హైదరాబాద్: తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీకి ప్రధాన ప్రతిపక్షంగా ఏ పార్టీ కనిపించడం లేదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ప్రతిపక్షం లేకపోతే ప్రజాస్వామ్యం లేదని, అన్ని పార్టీలూ ఉండాలని తాము కోరుకుంటున్నామని చెప్పారు. భావస్వేచ్ఛపై తమ ప్రభుత్వానికి విశ్వాసం ఉన్నందునే ఆయా పార్టీలు వారి సిద్ధాంతాలను ప్రచారం చేసుకునే అవకాశమిచ్చామన్నారు. చెన్నై వేదికగా మంగళవారం ప్రముఖ ఆంగ్ల పత్రిక 'విద్య'అంశంపై నిర్వహించిన

(మిగతా 2వ పేజీలో)

# షరియా వద్దు... లౌకిక చట్టం కావాలి

**ముస్లిం చట్టం ప్రకారమైతే**

**మహిళకు వారసత్వ ఆస్తిలో మూడో వంతుపైనే హక్కు**

**వారసత్వ చట్టమైతే మొత్తం పొందొచ్చు**

**'మత విశ్వాసం' లేకపోవడాన్ని కూడా హక్కుగా గుర్తించాలి**

**సుప్రీంలో ముస్లిం మహిళ పిటిషన్**



న్యూఢిల్లీ, జనవరి 28: ముస్లిం పర్సనల్ లా విషయమై సుప్రీంకోర్టులో ఆసక్తికరమైన కేసు నమోదయింది. తనకు షరియా చట్టం కాకుండా, భారతీయ వారసత్వ చట్టాన్ని వర్తింపజేయాలని కోరుతూ ఓ ముస్లిం మహిళ పిటిషన్ దాఖలు చేశారు. తాను ముస్లిం అయినప్పటికీ షరియా చట్టంపై విశ్వాసం లేనందున లౌకికవాద చట్టాన్ని వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. కేరళలోని అళప్పుజకు చెందిన 'కేరళ మాజీ ముస్లింలు' (ఎక్స్ ముస్లిం ఆఫ్ కేరళ) సంస్థ ప్రధాన కార్యదర్శి సఫియా పి.ఎం. ఈ పిటిషన్ వేశారు. మంగళవారం దీనిపై ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కె.వి.విశ్వనాథన్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. తాను అధికారికంగా ఇస్లాంను విడిచిపెట్టలేదని, కానీ విశ్వాసం లేదని సఫియా తన పిటిషన్‌లో పేర్కొన్నారు. 'విశ్వాసం లేకపోవడాన్ని' కూడా మత స్వేచ్ఛగా గుర్తించాలని కోరారు. ముస్లిం పర్సనల్ లా అంటే ఇష్టం లేని వారికి భారతీయ వారసత్వ చట్టం-1925 వర్తించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. షరియా చట్టం ప్రకారం తండ్రి ఆస్తిలో కేవలం మూడో వంతు మాత్రమే మహిళలకు వస్తుందని తెలిపారు. అదే వారసత్వ చట్టం

(మిగతా 2వ పేజీలో)



**తెలంగాణకు మణిహారంగా**

# ఎక్స్‌పీరియం ఎకోపార్కు

**వికారాబాద్‌ను ఎకో టూరిజంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక**

**ప్రొద్దుటూరులోని ఎకో పార్కు ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి**

**త్వరలోనే కొత్త టూరిజం పాలసీ తెస్తామని ప్రకటన**

శంకర్‌పల్లి: 'ఎక్స్‌పీరియం ఎకోపార్కు'రాష్ట్రానికి మణిహారంగా మారుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం ప్రొద్దుటూరు వద్ద 150 ఎకరాల విస్తీర్ణంలో 85 దేశాల నుంచి తెచ్చిన 25 వేల మొక్కలతో ఏర్పాటు చేసిన 'ఎక్స్‌పీరియం'ఎకో పార్కును ప్రముఖ సినీనటుడు చిరంజీవి, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి మంగళవారం ఆయన ప్రారంభించారు. అనంతరం పార్కు యజమాని రాందేవ్‌రావుతో కలిసి ఎలక్ట్రిక్ వాహనంలో తిరుగుతూ పార్కును పరిశీలించారు. మొక్కల విశేషాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో భాగంగా

(మిగతా 2వ పేజీలో)

# కృషి పట్టుదల ఆత్మవిశ్వాసంతో

# రాష్ట్ర, జాతీయస్థాయి కిక్ బాక్సింగ్ కరేటే పోటీల్లో ఛాంపియన్‌గా నిలుస్తున్న మానస!



## అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీలో మానస ఎంపిక.!

## ఆర్థికంగా ప్రోత్సహిస్తే బంగారు పతకం సాధిస్తా ::: మానస

రామంతపూర్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : చీర్యాల జిల్లా బెల్లంపల్లికి చెందిన చిరు ఉద్యోగి అయిన నరేందర్, లలిత దంపతుల రెండో కూతురు మానస, ప్రస్తుతం రామంతపూర్ లోని స్ఫూర్తి మహిళ డిగ్రీ కళాశాలలో రెండవ సంవత్సరం చదువుతుంది, మానసకు చిన్నతనం నుంచి చదువుతోపాటు ఆటలపై ఆసక్తి ఎక్కువ, ఈ క్రమంలో కరాటే నేర్చుకోవాలి అనుకుంది, ఇష్టాన్ని గమనించిన తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కరాటేలో శిక్షణ ఇప్పించారు, మానస 6 వ తరగతి చదువుతుండగానే కరాటే పోటీల్లో పాల్గొనేది, కరాటే బాక్సింగ్, కుస్తీ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరుస్తుంది, పదేళ్లప్పుడే శిరీష-జయప్రసాద్ వద్ద శిక్షణ తీసుకొని నిరంతర సాధన తో కరాటేలో పట్టు సాధించి రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలో పాల్గొని ఛాంపియన్ గా నిలిచింది, అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో మానస ఎంపిక జరిగింది

### ఆర్థికంగా ప్రోత్సహిస్తే మరిన్ని పతకాలు సాధిస్తా!: మానస

నా తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఇన్ని విజయాలు సాధించానని, మా కుటుంబం ఆర్థికంగా లేకపోవడం కారణంగా, అంతర్జాతీయ స్థాయి చాంపియన్షిప్ పోటీల్లో పాల్గొనడం ఇబ్బందిగా ఉందని, ఎవరైనా ఆర్థికంగా ప్రోత్సహించేవాళ్లు ముందుకు వస్తే అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలో బంగారు పతకం సాధిస్తా అనే ధీమా ఉందన్నారు, కృషి పట్టుదలతో మరిన్ని పతకాలు సాధిస్తానని భవిష్యత్తులో (ఐపిఎస్) కావాలనుకున్న, కరాటేలో పూర్తిస్థాయిలో శిక్షణ పొందిన అనంతరం పేద విద్యార్థులకు, మహిళలకు ఉచిత శిక్షణ అందిస్తానని తెలిపారు

**మానస -7013120522**

### ప్రతిభ ఉన్న విద్యార్థులకు ఆర్థికంగా చేయూతనిద్దాం రాపర్తి సురేష్ గౌడ్

అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైన మానసకు 10,000/ వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు, స్ఫూర్తి విద్య సంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మానస అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటే ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చానని అన్నారు, అంతర్జాతీయ కింగ్ బాక్సింగ్ పోటీలకు మానస వెళుతున్న విషయం తెలుసుకొని, తన వంతు చిరు సహాయాన్ని అందించానని అన్నారు, కిక్ బాక్సింగ్ కరాటే లో ప్రతిభ ఉన్న మానసకు ఆర్థికంగా ప్రోత్సహించేందుకు దాతలు ముందుకు రావాలని అన్నారు,

**స్ఫూర్తి విద్యా సంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్**

### మానస కిక్ బాక్సింగ్ లో సాధించిన పతకాలు

- 2017 లో బెల్లంపల్లి లో జరిగిన రాష్ట్రస్థాయిలో పోటీలో ప్రథమ బహుమతి
- 2017వరంగల్ లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రథమ బహుమతి
- బాక్సింగ్లో 2018లో హిమాచల్ ప్రదేశ్ లో జరిగిన జాతీయస్థాయి పోటీలో తామ్ర పథకం
- 2019లో వరంగల్లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రథమ బహుమతి
- 2021లో మంచిర్యాలలో జరిగిన పోటీలో ప్రథమ బహుమతి
- 2024 తెలంగాణ కాగ్గంజ్ నగర్ లో జరిగిన పోటీలో ఛాంపియన్ గా నిలిచిన మానస



# కాంగ్రెస్ పార్టీ తీరుపై రైతాంగం ఉద్యమించేందుకు సిద్ధంగా సంసిద్ధులై ఉన్నారు

## కాంగ్రెస్ పార్టీపై రైతన్నలు కన్నెర్ర చేయక తప్పదు- డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతు భరోసా పేరుతో ఎకరానికి ఏడాదికి రూ.15000 ఇస్తామని రైతులను నమ్మించారు.గతంలో కేసీఆర్ రైతుబంధు పేరుతో ఎకరానికి సంవత్సరానికి రూ.10,000 ఇచ్చిండు మేము వచ్చాక రైతుకు పెట్టుబడి సాయాన్ని రూ. 15000 ఇస్తామని చెప్పి నేడు అధికారంలోకి వచ్చినంక రూ. 12000 ఇస్తామని కుదించి చెబుతున్నారు..అది కూడా కొర్రీలు పెట్టి రైతు భరోసా కటింగ్ చేస్తున్నారు. రుణమాఫీ కటింగ్, సాగునీళ్ల కటింగ్, కరెంటు కటింగ్, మద్దతు ధర కటింగ్, ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు నేడు ప్రభుత్వంలోకి వచ్చాక అవలంబిస్తున్న తీరును ప్రభుత్వ పెద్దల నియ్యతికే వదిలేస్తున్నారు రైతులు. అదేవిధంగా రెండు లక్షల రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో జరగలేదని జరిగిందని కాంగ్రెస్ పార్టీ నేతలు నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ పెద్దలు ఎవరు సవాల్ ను స్వీకరించకపోగా కనీసం స్పందించకపోవడంతో తేటతెల్లమైంది రైతులకు రుణమాఫీ పూర్తి స్థాయిలో కాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం చెయ్య లేదని. మరొక రైతు పథకం క్వింటాల్ కు రూ.500 బోనస్ హామీ ఇచ్చారు.చివరకు అధికారంలోకి వచ్చాక మాట మార్చి సన్నలకు మాత్రమే రూ. 500 బోనస్ అని తెలపడంతో అన్నదాతలు నిరాశ చెందారు. అదేవిధంగా కౌలు రైతులకు కూడా ఎకరాకు రూ. 15000 ఆర్థిక సాయం అందిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చింది. ఇప్పటివరకు ఎంతమంది కౌలు రైతులను గుర్తించిందో తెలియదు ఆ విధమైన చర్చే గ్రామాల్లో జరుగుతలేదు అసలు కౌలు రైతులకు ఇచ్చిన హామీని కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందానే విశ్వాసం కూడా కౌలు రైతుల్లో లేకుండా పోయింది. కౌలు రైతుకు సంబంధించిన విధివిధానాలు ఆ విధమైనటువంటి ప్రయత్నాలు ఎవి కూడా సాగకపోవడంతో పూర్తిగా రైతు వ్యతిరేక ప్రభుత్వంగా కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్నటువంటి తీరు ఏదైతే ఉందో దానికి నిరసన పూర్తిస్థాయిలో రైతాంగం ఉద్యమించేందుకు సిద్ధంగా, సంసిద్ధులై ఉన్నారు. రైతులకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి విస్మరించిన, కోతల విధించిన, కటింగ్ లు పెట్టిన కాంగ్రెస్ పార్టీపై రైతన్నలు కన్నెర్ర చేయక తప్పదు తప్పదు అన్నారు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్,అబద్ధపు హామీలు ఇచ్చి, ఇష్టం వచ్చినట్టు నోటికి వచ్చినట్టు ఎన్నికల్లో గెలవడం కోసం రైతులను నమ్మించి అధికారంలోకి వచ్చాక నిలువునా రైతులను ముంచుతుందని గ్రామాల్లో రచ్చబండ కాడ రైతులు చర్చలు సాగిస్తున్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ పాలనలో రైతుల ఆత్మహత్యల వార్తలు ప్రధాన దినపత్రికలో రెండుసార్లు తిరగేసిన దొరికేవి కావు, కానీ నేడు కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనలో రోజు ఒకటి, రెండు చూడాల్సి వస్తుంది, అప్పుల బాధతో, పంట దిగుబడి రాక, పెట్టుబడులు భారమై, అప్పులతో బోరుబావి తవ్విన నీళ్లు పడక, రుణమాఫీ కాక బ్యాంకర్ల వేధింపులకు అన్నదాతల ఆత్మహత్యలని రోజు ప్రధాన శీర్షికలో చూడాల్సి వస్తుంది.ఈ పాపం ఎవరిది ? ఆలోచన చేయ్యాలె తెలంగాణ రైతాంగమంతా. గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో వ్యవసాయం పండగల సాగితే..నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో వ్యవసాయం దండగల మారింది. ఎన్నికలప్పుడు వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ. 12,000 వేలు, ఉపాధి హామీ జాబ్ కార్డు ఉన్నోళ్లందరూ అర్హులు అన్నారు. నేడు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా



అనే నామకరణం చేసి గత సంవత్సరంలో కనీసం 20 రోజులైనా ఉపాధి హామీలో పనికి పోవాలనే నిబంధన పెట్టి సగానికి పైగా అర్హులను కటింగ్ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలలో కోతలు విధిస్తూ, కటింగ్ పెడుతుంది. రైతులకు చేస్తామన్న రుణమాఫీ రెండు లక్షలు వెంటనే పూర్తి స్థాయిలో అమలు చేయాలి అన్నారు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్. రైతు భరోసా ఎకరానికి రూ.15000 రెండు పంటలకు వేయాలి, కౌలు రైతులకు ఎకరానికి రూ. 15000 ఇవ్వాలి,వ్యవసాయ కూలీలకు రూ. 12,000 వేల హామిని నెరవేర్చాలి 20 రోజుల పని దినాల నిబంధన ఎత్తివేయాలి అర్హులందరికీ అందజేసే వరకు రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ అన్నదాతలకు అండగా ఉంటుంది.బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రుణమాఫీ, రైతు భరోసా ఎగ్గొట్టిన రైతు వ్యతిరేక కాంగ్రెస్ సర్కారుపై తెలంగాణ రైతులు రాబోయే స్థానిక ఎన్నికల్లో తిరుగుబాటు జెండా ఎగరవేస్తారని తెలిపారు, కాంగ్రెస్ పార్టీకి చెందిన రైతులే మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని కెసిఆర్ హె కావాలని కోరుకుంటున్నారు స్వయంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలపడం అందరం చూస్తున్నారని అన్నారు, అంటే మీరే అర్థం చేసుకోవచ్చు పదేళ్ల కేసీఆర్ పరిపాలన ఎంత ఆదర్శంగా నిలిచిందో. ప్రస్తుతం ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభల్లో రుణమాఫీ కాలేదని,గ్యాస్ డబ్బులు పడలేదని, ఉచిత కరెంటు వస్తలేదని,రేషన్ కార్డుల అర్హుల జాబితాలో పేరు లేదని, నిరుపేదలమైన మాకు ఇల్లు రాలేదని గ్రామసభల్లో అధికారులను గ్రామస్తులు నిలదీస్తున్నరంటే ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఎంతమేరకు కోతలు విధించి,కటింగ్ లు చేశారో మనం దిన్ని బట్టే అర్థం చేసుకోవచ్చు.తెలంగాణలో రైతు ఆత్మహత్యలకు దారితీస్తోన్న వ్యవసాయ సంక్షోభ పరిస్థితులపై అధ్యయనానికి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటుచేసింది. కమిటీ పూర్తిస్థాయి నివేదిక తర్వాత రైతుల మేలుకొరకు ఉద్యమం మరింత ఉధృతం అయ్యే అవకాశం ఉంది. కేటీఆర్ నాయకత్వంలోనే రైతాంగం అడుగులో అడుగై నడిచే సందర్భముంది.కాంగ్రెస్ పోవాలి బిఆర్ఎస్ రావాలె. కెసిఆర్ మళ్లీ రావాలి అనే నినాదంతో ఇకముందు తెలంగాణ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుతామని తెలిపారు, సామాజికవేత్త, బిఆర్ఎస్ జిల్లా నాయకులు, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

# డిసిసి వైస్ ప్రెసిడెంట్‌గా పైళ్ల సోమిరెడ్డి!

వార్తా మిర్రర్ మోత్కూరు జనవరి 28 : తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గా పైళ్ల సోమిరెడ్డి ని నియమిస్తున్నట్టుగా యాదాద్రి జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి నియామక పత్రం అందజేశారు ....ఈ సందర్భంగా పైళ్ల సోమిరెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరిణిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, పి సి సి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ కి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి,మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి, ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు విప్ బీర్ల అవిలయ్య కి, భువనగిరి MP చామల కిరణ్ కుమార్ రెడ్డి కి, యాదాద్రి జిల్లా DCC అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి కు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞత తెలియజేశారు.






# ప్రొద్దుటూరులో ఎకో ఫ్రెండ్లీ ఎక్స్ పీరియం పార్క్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి

## హాజరైన చిరంజీవి, మంత్రి జూపల్లి కృష్ణారావు

శంకర్‌పల్లి ,జనవరి :28 : (వార్త మిర్రర్) : రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండల పరిధిలోని పొద్దుటూరు గ్రామ శివారులో ప్రపంచ స్థాయి ఎకో ఫ్రెండ్లీ ఎక్సపీరియం పార్క్ ను సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం పార్క్ రూపకర్త, చైర్మన్ రామడుగు రాందేవ్ రావ్, కేంద్ర మాజీ మంత్రి, మెగాస్టార్ చిరంజీవి, రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్యతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. గత ప్రభుత్వాల హయాంలో టూరిజం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. ఈ పార్కు మరో పర్యాటక కేంద్రంగా అవుతుందని సీఎం ధీమా వ్యక్తం చేశారు. పార్క్ చైర్మన్ ను సీఎం అభినందించారు. చిరంజీవి మాట్లాడుతూ ఎక్స్ పీరియం పార్కును చూసి సీఎం రేవంత్ రెడ్డి, నేను ఆశ్చర్యపోయానని అన్నారు. ఈ పార్కును షూటింగ్స్ కి ఇస్తారా అని ఛైర్మన్ ను అడిగితే మొదటి షూటింగ్ మీదైతే ఇస్తానని అన్నారని, ఈ ఎండలో హీరోయిన్ తో డాన్స్ అంటే కష్టమన్నారు. వచ్చే శీతాకాలంలో ట్రై చేస్తానంటూ చిరంజీవి వ్యాఖ్యానించారు. చైర్మన్ రాందేవ్ రావ్ మాట్లాడుతూ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో 150 ఎకరాల్లో ఈ పార్కును ఏర్పాటు చేశామన్నారు. ఈ పార్కులో అర్జెంటీనా, ఉరుగ్వే, మెక్సికో, సౌత్ అమెరికా, స్పెయిన్, ఇటలీ, న్యూగినియా, ఆస్ట్రేలియా, థాయి లాండ్, ఇండోనేషియా, మలేషియా తదితర దేశాల నుంచి అరుదైన 25వేల మొక్కలు, చెట్లు, రకరకాల స్టోన్స్, అందమైన శిలను సేకరించి గార్డెన్ ఏర్పాటు చేశామన్నారు. దీని కోసం సుమారు రూ. 150 కోట్లు ఖర్చు అయిందని చెప్పారు. అందమైన ఒక్కో శిల్పానికి 5 లక్షల నుంచి కోటి రూపాయల వరకు ఖర్చు అయిందన్నారు. 1500 మంది కూర్చునేలా ఇండియాలోని అతిపెద్ద హంపి థియేటర్ ను ఏర్పాటు చేశామని చెప్పారు. దేశంలో 30 అడుగుల ఎత్తులో నిర్వహిస్తే శిల్పాలు ఏర్పాటు చేసి వాటిని ఎంతో ఆకర్షణీయంగా రూపు దిద్దుకుందని పేర్కొన్నారు. రూ.50 కోట్లతో 12 ఎకరాల్లో మ్యాన్ నైట్ బీచ్ ఏర్పాటు చేశామన్నారు. 40 గదులు, 20 కాటేజీలతో కూడిన ఉత్కంఠ భరితమైన సహజ రిసార్ట్ ద్వీపంగా తీర్చిదిద్దామన్నారు. ప్రీ వెడ్డింగ్, పోస్ట్ వెడ్డింగ్, ఫోటోషూట్లకు ఎక్స్పీరియన్ లో ఎంతో శ్రమకోర్చి తీర్చిదిద్దినట్లు తెలిపారు. దేశానికి గర్వకారణంగా రాష్ట్ర ప్రతిష్ఠకు చిన్నంగా హైదరాబాద్‌కు ఒక ఐకానిక్ పార్క్ గా మిగిలిపోనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్క్ బ్రోచర్‌ను సీఎం, చిరంజీవి, మంత్రి, ఎమ్మెల్యేలు కలిసి విడుదల చేశారు. ఖమ్మం జిల్లా రైతు, పద్మశ్రీ అవార్డు గ్రహీత, కోటి మొక్కల వనజీవి రామయ్య దంపతులను సీఎం, పార్క్ చైర్మన్ ఘనంగా సన్మానించి, చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, సీఎం రమేష్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్, ఏసీపీలు వెంకటరమణ గౌడ్, బాలాజీ, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, ఆర్డిఓ చంద్రకళ, తహసిల్దార్ సురేందర్, ఎంపీడీవో వెంకయ్య గౌడ్, కమిషనర్ శ్రీనివాస్, ఎంఈఓ అక్బర్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ అనిత రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్, మాజీ వైస్ ఎంపీపీ బొల్లారం ప్రవళిక వెంకట్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లారం ప్రశాంత్ రెడ్డి, సినీ రచయిత విజయేంద్రప్రసాద్, హీరో కమల్ కామరాజు, యాంకర్ సుమ, సినీ నటుడు రాజారవీంద్ర, బిగ్ బాస్ సోనీ ఆకుల, సిఐలు, ఎస్ఐలు, నియోజకవర్గంలోని ఐదు మండలాల కాంగ్రెస్, బిజెపి నాయకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి ప్రజలకు వారధి పాత్రికేయులు

### జిల్లా పరిషత్ తాజా మాజీ చైర్ పర్సన్ వసంత

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) జనవరి 28 : ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పాత్రికేయులు నిలుస్తున్నారని జిల్లా పరిషత్ తాజా మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండల ప్రెస్ క్లబ్ జేఏసీ నూతన పాలకవర్గ కమిటీ సభ్యులను మంగళవారం కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతన పాలకవర్గాన్ని పాత్రికేయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నది కేవలం పాత్రికేయులేనని ఆమె అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న పాత్రికేయులు అందరికీ ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమం చేయడానికి తమ పార్టీ నాయకులు సిద్ధంగా ఉన్నారని, పాత్రికేయులు సహకారం అందివ్వాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో రాయికల్ ప్రెస్ క్లబ్ జెఎసి అధ్యక్షులు వాసరీ రవి, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్, కోశాధికారి మచ్చ శేఖర్, ఉపాధ్యక్షులు చింతకుంట సాయికుమార్, సంయుక్త కార్యదర్శి గంగాధరి సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సింగిడి



శంకరయ్య, సీనియర్ పాత్రికేయులు సయ్యద్ రసూల్, ఏనుగంటి రవి,వాసం లింబాద్రి, అనుపురం లింబాద్రి గౌడ్, పాత్రికేయులు తిరుమల శంకర్, మాణిక్యం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం

**ఉమ్మడి పాలమూరు డివిజన్ గౌరవ అధ్యక్షులు గా ఠాగూర్ బాలాజీ సింగ్**

**కల్వకుర్తి డిపో గౌరవ అధ్యక్షుడిగా సంజీవ్ యాదవ్**





కల్వకుర్తి జనవరి వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి మండలం లోనీ యూటీఎఫ్ భవన్ వద్ద నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆర్టీసీ సిబ్బంది బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి పాలమూరు జిల్లా రీజినల్ మహాసభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఉమ్మడి పాలమూరు జిల్లా డివిజన్ గౌరవ అధ్యక్షులుగా రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ సభ్యులు ఠాగూర్ బాలాజీ సింగ్,అలాగే కల్వకుర్తి డిపో గౌరవ అధ్యక్షులుగా కాంగ్రెస్ నాయకులు సంజీవ్ యాదవ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బాలాజీ సింగ్ మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సమస్యలు తమ సమస్యలుగా భావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ప్రభుత్వంలో ఆర్టీసీ వ్యవస్థ అనేది ఎంతో ముఖ్యమని ప్రయాణికులను గమ్యస్థానానికి సురక్షితంగా చేర్చే ఆర్టీసీ కార్మికులకు అండగా ఉంటానని తెలియజేశారు. నూతనంగా నియామకమైన డివిజన్ అధ్యక్షులు,కల్వకుర్తి డిపో గౌరవ అధ్యక్షులకి ఆర్టీసీ నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది.

# రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలకు పరామర్శ

**బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం.. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్-సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి**







కల్వకుర్తి జనవరి వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలంలో పర్యటించిన సుంకిరెడ్డి రాఘవెందర్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదాలలో మరణించిన తోటపల్లి గ్రామనికి చెందిన బంగారయ్య,మహేష్. మరియు నాగమ్మ కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలకు భరోసానిస్తూ అండగా ఉంటామని వారి తగు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే వెంకటాపూర్ గ్రామనికి చెందిన మృతుడు మాయని నాగరాజు కుటుంబాన్ని పరామర్శించి వారికి కూడా భరోసాగా ఆర్థిక సహాయం అందించడం జరిగింది. అదే గ్రామనికి చెందిన అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నా పోతుగంటి బాబు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు దురదృష్టకరమని వారి కుటుంబాలకు ఐక్యత ఫౌండేషన్ ద్వారా అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రాజేష్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు అనిల్ గౌడ్,సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి గారు,మండల అధ్యక్షులు బాలరాజు, సీనియర్ అనిల్, రాజశేఖర్,శ్రీనివాస్ గౌడ్, శ్రీను,ఇస్తారి,శివ,రవి,అనిల్ కుమార్, సంతోష్ కుమార్,కిరణ్,శంకర్ నాయక్,పరమేష్,సంతోష్,సురేష్, నాయక్ శంకర్, మల్లేష్,మహేందర్, శేఖర్,తదితరులు

# రాయికల్ మున్సిపాలిటీకి ఎన్నికైన పాలకవర్గం చిరస్థాయిగా చరిత్రలో నిలిచిపోతుంది

### జగిత్యాల తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్





వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) జనవరి 28 : జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో మంగళవారం రోజున మీడియా సమావేశంలో పాల్గొన్న జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాయికల్ ను గ్రామం నుండి పట్టణంగా మార్చిన ఘనత కవితక్కది. మొదటి సారి రాయికల్ మున్సిపాలిటీకి ఎన్నికైన పాలకవర్గం చిరస్థాయి గా చరిత్రలో నిలిచిపోతుంది. కౌన్సిలర్లు అందరు మున్సిపాలిటీ వర్కర్ తో పాటు పరిశుభ్రత లో, సెంట్రల్ లైటింగ్, మినీ ట్యాంక్ బండ్, అలా ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయి. ఆర్థిక వనరుల సమకూర్చిన కెసిఆర్ కి కవిత కి ధన్యవాదాలు. ఇప్పటికీ రాయికల్ పట్టణంలో శంకుస్థాపన చేస్తున్న పనులు అన్ని కవితక్క మంజూరు చేసిన నిధులే అని అన్నారు. రాయికల్ పట్టణ మున్సిపల్ నూతన భవనం కూడా కవితక్క మంజూరు చేసిన నిధులె...ఏడాది కాలం పూర్తి అయిన కూడా ఆరు పథకాలకు ఏవి.? పెన్షన్ పెంపు చేస్తాం అన్నారు, రునమాఫీ పూర్తి కాలేదు, యువ వికాసం కింద స్కూటీ లేదు. మాటలు నీటి మూటలైనాయి. జనవరి 26 కి రైతు భరోసా ఇస్తం అన్నారు. ఇప్పటికి లేదు. దుర్మార్గపు పాలన కాంగ్రెస్ ది, నియోజకవర్గ అభివృద్ధి కోసం కాదు, సొంత అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పార్టీ మారారు. అభివృద్ధి కోసం పోయిన అన్న ఎమ్మెల్యే ఎక్కడ అభివృద్ధి జరిగిందో చూపెట్టూ అని అన్నారు. అనంతరం రాయికల్ మున్సిపాలిటీకి కృషి చేసిన కవితక్క చిత్ర పటానికి నాయకులతో కలిసి పాలాభిషేకం చేయడం జరిగింది. విలేకరుల సమావేశం అనంతరం రాయికల్ నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గ అధ్యక్షులు వసరి రవి, ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ కోశాధికారి మచ్చ శేఖర్, కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ మండల అధ్యక్షులు ఎలిగేటి అనిల్, బర్కం మల్లేష్, మాజీ ఏఎంసీ చైర్మన్లు ఎలగందుల ఉదయశ్రీ, మారంపెల్లి రాణి , మాజీ కౌన్సిలర్లు తురగ శ్రీధర్ రెడ్డి, మహేష్ గాడ్, సాయి కూమర్, సువర్ణ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ దొంతి నాగరాజు, మండల సమన్వయ సమితి సభ్యులు కంటే గంగారం, మాజీ ఉపసర్పంచ్ సాగర్ రావు, మండల మైనార్టీ విభాగం అధ్యక్షులు చాంద్ పాషా, మాజీ కో ఆప్టన్ మెంబర్ సోహైల్, ఎస్సీ విభాగం అధ్యక్షులు నీరటి శ్రీను, యువజన విభాగం నాయకులు అభికృష్ణ, కోల కుమార్, నాయకులు ప్రతాప్ రెడ్డి, రొట్టే శ్రీను, బాబా, లక్ష్మీ, రాంచంద్రం, మహేష్ , వినోద్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ పట్టణంలో కార్గో లాజిస్టిక్స్ కౌంటర్ ప్రారంభం ::: కార్గో సేవలపై అవగాహన ర్యాలీ



వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) జనవరి 28 : జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం పాత బస్టాండ్ లో కార్గో లాజిస్టిక్స్ కౌంటర్ ని కరీంనగర్ రీజియన్ ఏటీఎం రామారావు ప్రారంభించినారు. ఆ తర్వాత రాయికల్ పట్టణంలో కరీంనగర్ రీజినల్ మార్కెటింగ్ టీం తో కార్గో సేవల పైన మరియు హెూమ్ డెలివరీ పైన ప్రతి షాప్ షాప్ కి పాంప్లెట్ పంచుతూ.. ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కరీంనగర్ రీజినల్ ఏటీఎం రామారావు మాట్లాడుతూ రాయికల్ మండల పట్టణ మరియు పరిసర గ్రామాల ప్రజలకు కార్గో లాజిస్టిక్స్ సేవలు అందుబాటులో ఉండాలని రాయికల్లో ప్రారంభించడం జరిగింది. కావున పట్టణ మరియు పరిసర గ్రామాల ప్రజలు కార్గో సేవలను వినియోగించుకోవాలని తెలపడం జరిగింది. మరిన్ని వివరాలకై రాయికల్ ఏజెంట్ శ్రీకాంత్ 9949970018 కి సంప్రదించగలరు అని అన్నారు.

## అన్నదాతల పై కాంగ్రెస్ ప్రభుత్వం అక్కసు

**కాంగ్రెస్ పార్టీ రైతన్నలకు క్షమాపణ చెప్పాలిగుర్రాల రాంభూపాల్ రెడ్డి**



కల్వకుర్తి జనవరి వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి పట్టణంలో హైదరాబాద్ చౌరస్తాలో నిన్న వేరుశనగ రైతులు ఎంతో వ్యయ ప్రయాసాలకోర్చి కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర రాలేదని ఆవేదనతో కడుపు కాలి కన్నీటితో రాస్తారోకో చేస్తుంటే రాస్తారోకో విరమింప చేయడానికి అక్కడికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతుల ఆవేదనను విని వాళ్ళని ఓదార్చాల్సిందిపోయి బెదిరింపు ధోరణిలో రైతుల మీదకి చెయ్యి ఎత్తికొట్టబోయి బలవంతంగా వారితో రాస్తారోకో విరమింప చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బుద్ధి తెచ్చుకొని వెంటనే కల్వకుర్తి వేరుశనగ రైతులకు క్షమాపణ చెప్పాలని ఈ సమస్యను కలెక్టర్ దృష్టికి ఎమ్మెల్యే దృష్టికి వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని జిల్లా నాయకుడు గుర్రాల రాంభూపాల్ రెడ్డి కోరాడు. ఒకవైపు రైతుభరోసా లేక మరోవైపు పండించిన పంటకు గిట్టబాటు ధర లేక అల్లాడిపోతున్న రైతులను కనీసం కంటి తుడుపు చర్యలకు పాల్పడకుండా రైతన్నలను మరింత ఆవేదన గురి చేసినందుకు క్షమాపణ చెప్పి మీ తప్పుని సరిదిద్దుకోవాలని లేకపోతే భారతీయ జనతా పార్టీ మిమ్మల్ని మీ పార్టీని రైతు వ్యతిరేకులుగా గుర్తిస్తుందని హెచ్చరించారు.



## బంగారు తల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస కార్యక్రమం

జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బంగారు తల్లి ప్రేరణ కార్యక్రమం మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ కొలగాని నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. డాక్టర్ నరేష్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్న స్థితి నుండి ఉన్నత స్థానానికి ఏ విధంగా ఎదగాలి, ఏ విధంగా చైతన్యం కావాలో వివరించారు. భవిష్యత్తులో దేశానికి సేవ చేయడానికి ముందుకు రావాలని, మానవ నైతిక విలువలను పెంపొందించుకోవాలని పిల్లలను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా మంచి లక్ష్యాలను ఏర్పరచుకొని మక్కువతో చదివి ఉన్నతమైనటువంటి విద్యాభ్యాసం కొనసాగించాలని సూచించారు. విద్యార్థులు తల్లిదండ్రులను గౌరవించాలని గురువుల పట్ల వినయ విధేయతలతో ఉండాలని మంచి వ్యక్తిత్వం కలిగిన పౌరులు ఈ సమాజానికి అవసరమని సమాజానికి మనం భవిష్యత్తులో దిశా నిర్దేశం చేసే స్థితికి ఎదగాలని అన్నారు. బంగారు తల్లి ఫౌండేషన్ వారు ఒక మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు మా పిల్లల తరఫున మా ఉపాధ్యాయ బృందం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుత విద్యార్థుల ప్రవర్తనలో మార్పు కోసం ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొన్నం రమేష్, రవీందర్, మల్లేశం, సత్యనారాయణ, అలీ, రాజా సామల గంగాధర్, పారి పెల్లి గంగాధర్, శ్రీకాంత్, శివానందం, పద్మజ, తిరుమల, వనిత, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు గంగ రాజం, మండలోజు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులు తమ వ్యవసాయ మోటార్లకు కెపాసిటర్లు అమర్చాలి: డీఈఈ (ఆపరేషన్స్) జగిత్యాల

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) జనవరి 28 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కుమ్మరిపల్లి గ్రామం, రాయికల్ సెక్షన్‌లో వ్యవసాయ అవసరాల కోసం 100 కేవిఎ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ (డీటీఆర్)ను విజయవంతంగా ఛార్జ్ చేశారు. ఈ సందర్భంగా డీఈఈ (ఆపరేషన్స్) జగిత్యాల మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ మోటార్లకు కెపాసిటర్లు అమర్చాలని సూచించారు. తక్షణ సహాయం లేదా సమస్యల పరిష్కారానికి 1912 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. కేవలం కొద్ది కాలంలోనే 100 కేవిఏ డీటీఆర్ ఏర్పాటు చేసినందుకు రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో డీఈఈ (ఆపరేషన్స్) జగిత్యాల శ్రీ రాజారెడ్డి, ఏడిఈ(ఆపరేషన్స్) జగిత్యాల రూరల్ శ్రీ సింధూర్ శర్మ , ఏఈ (ఆపరేషన్స్) రాయికల్ శ్రీ నవీన్ మరియు గ్రామీణ రైతులు బోప్పారపు భూమయ్య, సావనపెల్లి బుచ్చిరాజం, బొద్దురి శేఖర్, బొల్లె రాధ, సంకే అనంతయ్య, బొల్లె రాధ, బొద్దురి కాంతయ్య. ఇంద్రల రాజేష్, అచ్చ భూమరాజం, గుమ్మడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వ భూములను పరిశీలించిన మిర్యాలగూడ తహసిల్దార్ హరిబాబు





మిర్యాలగూడ, జనవరి 28:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలంలోని ప్రభుత్వ భూములను మంగళవారం తహశీల్దార్ ఎన్.హరిబాబు పరిశీలించారు.రాయినిపాలెం గ్రామం సర్వే నెంబర్ 414 లో 2.10 ఎకరాలు ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వం సేకరించిన భూమిని పరిశీలించి హద్దులు నిర్ణయించారు.సర్వే నెంబర్ 71 లో 25 ఎకరా ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఆలగడప గ్రామం సర్వే నెంబర్ 795 లో 7.12 ఎకరాలు పట్టా భూమి గతంలో ఇండ్ల స్థలాల కోసం సేకరించిన భూమిని కూడా పరిశీలించారు. ఆ స్థలంలో ఇండ్లు లేనందున రద్దు చేసి ఏదైనా ప్రభుత్వ కార్యలయాలకు కేటాయించుటకు ఉపయోగించాలని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యలు తన దిగజారుడుతనానికి నిదర్శనం

### రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన్ నల్గొండ జిల్లా మహిళా అధ్యక్షురాలు పాలకూరి రమాదేవి



నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి (ఏలే భాస్కర్) : హిందువుల పవిత్ర మహాకుంభ మేళా పట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలు అర్థంలేని వ్యాఖ్యలు అని, ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తన దిగజారుడుతనానికి నిదర్శనమని రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన్ నల్గొండ జిల్లా మహిళ అధ్యక్షురాలు పాలకూరి రమాదేవి విమర్శించారు.. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ.. మహాకుంభ మేళా కేవలం ఆధ్యాత్మిక సమ్మేళనం మాత్రమే కాదు అని, అది ఆర్థిక వృద్ధి కల్పిస్తూ, ఉపాధి కల్పననిచ్చే గొప్ప వేడుక అని ఖర్గే గుర్తుంచుకోవాలి అని అన్నారు.కేవలం 45 రోజుల్లోనే ప్రత్యక్షంగా, పరోక్షంగా 12 లక్షల ఉద్యోగాలను సృష్టించే సామర్థ్యం మహాకుంభమేళాకు ఉంది. ఇలాంటి మహత్తర మహోత్సవాన్ని విమర్శించడం, ఖర్గే హిందువుల మనోభావాలను కించపరచడమే కాక, భారత సాంస్కృతిక వారసత్వాన్ని అవమానపరచడమే, రాజకీయ లబ్ధి కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరి కాదన్నారు. మహాకుంభ మేళా మన సంస్కృతి, ఆధ్యాత్మికత, ఆర్థిక ప్రగతికి చిహ్నం. ఇలాంటి విమర్శలు చేయడం కాంగ్రెస్ పార్టీ దిగజారుడు తనానికి నిదర్శనమని రమాదేవి విమర్శించారు.




## మంత్రి శ్రీధర్ బాబును కలిసి సన్మానం చేసిన హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు

ఎల్బీనగర్,28 జనవరి: లక్షల కోట్ల పెట్టు బడులతో దావోస్ పర్యటన ముగించుకొని హైదరాబాద్ కి వచ్చిన రంగారెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర బాబుని హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో ఘన స్వాగతం పలికారు. హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబుని శాలువాతో సత్కరించి పూల బోకేను అందజేశారు. రంగారెడ్డి జిల్లా అభివృద్ధితో పాటు హైదరాబాద్ మార్కెట్ అభివృద్ధి కోసం కృషి చేయాలని మంత్రి శ్రీధర్ బాబును కోరినట్లు రామారావు తెలిపారు. సాను కూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు అభివృద్ధి పనుల విషయంలో తమ సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చినట్లు చెప్పారు. మంత్రి శ్రీధర్ బాబు కలిసిన వారిలో లక్ష్మణ్, యూవిఎన్ బాబు, రమణారెడ్డి, విష్ణువర్ధన్, వెంకట్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# సర్పంచ్ ఎన్నికలపై బిగ్ అప్డేట్.. సీఎం రేవంత్ కీలక నిర్ణయం

**ఫిబ్రవరి తొలి వారంలో సర్పంచ్ ఎన్నికల**

**నోటిఫికేషన్ వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.!**

**గత ఏడాది ఫిబ్రవరి 1న సర్పంచుల పదవీకాలం ముగియడంతో**

**గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుంది..**







యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్ ఎన్నికలపై రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకోవడం కోసం సంబంధిత పంచాయితీ రాజ్ అధికారులతో రేపు సమీక్ష నిర్వహించనున్నట్లు సమాచారం. ఈ సమీక్షలో ఎన్నికల కార్యాచరణపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఈ సమీక్షలో తీసుకున్న నిర్ణయాన్ని ఈసీకి వెల్లడిస్తే.. ఎన్నికల సంఘం తేదీలను ఖరారు చేయనుంది. అయితే ఈ ప్రక్రియ అంతా ఫిబ్రవరిలోనే పూర్తి చేసేలా ప్రభుత్వం యోచిస్తున్నట్లు ఊహాగానాలు వెల్లడవుతున్నాయి. మరో ఈ ఎన్నికలతో పాటుగా టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు కూడా ఒకేసారి నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోందట.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, రైతు భరోసా పథకాలు జనవరి 26న ప్రారంభమయ్యాయి. పంచాయతీ ఎన్నికలకు ఇది సరైన సమయం కావొచ్చని ఎమ్మెల్యేలు ప్రతిపాదన ఇచ్చినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 14 నెలలు కావస్తుండడంతో రేవంత్ పాలనపై కొంత మేర వ్యతిరేకత వస్తోందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. పథకాలు విడుదల చేసిన వెంటనే ఎన్నికలు నిర్వహిస్తే.. లబ్ధిదారుల ఓట్లను క్యాష్ చేసుకోవచ్చనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు తేల్చడం కీలకమైన విషయం. కోర్టు ఆదేశాల ప్రకారం, ప్రభుత్వం ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా అధ్యయనం చేయించింది. కమిషన్ సిద్ధం చేసిన నివేదిక త్వరలో సర్కార్‌కు సమర్పించనున్నారు. ఈ నివేదికపై కేబినెట్ భేటీలో చర్చించి, ఆమోదం పొందిన తర్వాత హైకోర్టుకు సమర్పించే అవకాశం ఉంది.

ఇక బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, కమిషన్ నివేదిక ఆధారంగా తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదం కోసం కేంద్రానికి పంపాలని ప్రతిపాదన ఉందని సమాచారం. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే పంచాయతీ ఎన్నికల ప్రక్రియపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వనుంది. అయితే రేపటి సమీక్షలో దీనిపైన కూడా నిర్ణయం తీసుకుని కేంద్రానికి నివేదిక సమర్పించే అవకాశం ఉంది.నోటిఫికేషన్‌పై అంచనాలు ఫిబ్రవరి తొలి వారంలో సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే, దీనిపై అధికారిక సమాచారం త్వరలో రానుంది. గత ఏడాది ఫిబ్రవరి 1న సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో, గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. గ్రామ సేవ చేయాలనుకునే కాంటెస్ట్ సర్పంచులు సిద్ధంగా ఉండాలి,-వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్

# గద్దర్‌పై అనుచిత వ్యాఖ్యలకు కేంద్రమంత్రి బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి



### మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బోయిని చంద్రమౌళి

దేవరకొండ జనవరి 28 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలోని మాల మహానాడు కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బోయిని చంద్రమౌళి మాట్లాడుతూ ప్రజా గాయకుడు యుద్ధనౌక గద్దర్ పైన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ అవార్డుల ఎంపిక విషయంలో తెలంగాణ ప్రజా గొంతుక గద్దర్ పైన కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను . వెనుకకు తీసుకుని క్షమాపణ చెప్పాలి తెలంగాణ ఏర్పాటు సాధనకై గద్దర్ తన ఆట పాటల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ , ప్రజా గొంతుకగా సామాజిక ఉద్యమాల కు తన జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి ప్రజా యుద్ధ నౌక గద్దర్ అని అన్నారు. ప్రజల ఆవేదన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలిసేలా ఆయన మాట ఆట పాటలు ఉండేవన్నారు. తెలంగాణ ఉద్యమంలో గద్దర్ కీలకపాత్ర పోషించారన్న విషయం మర్చి పోయి తప్పిన బండి సంజయ్ గద్దర్ ని కించపరుస్తూ విషం చిమ్మడం అతని అజ్ఞానానికి నిదర్శనం దేశవ్యాప్తంగా ప్రజా యుద్ధనౌక గద్దర్ అంటేనే ఒక బ్రాండ్ గద్దర్ గురించి మాట్లాడే అర్హత బండి సంజయ్ కి లేదన్నారు యావత్ తెలంగాణ సమాజం మండిపడుతుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుంచి నిధులు తీసుకురావడంలో విఫలమైన బిజెపి మంత్రులు పద్మ అవార్డుల విషయంలోనూ తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపిందన్నారు. గద్దర్ పైన చేసిన అనుచిత వ్యాఖ్యలకు గాను బహిరంగ క్షమాపణ చెప్పి బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## మిర్యాలగూడ మున్సిపల్ ప్రత్యేక అధికారిగా జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్

మిర్యాలగూడ, జనవరి 28:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మున్సిపల్ ప్రత్యేక అధికారిగా ఈ నెల 27న బాధ్యతలు చేపట్టిన నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల, రెవిన్యూ) జె.శ్రీనివాస్ ను మంగళవారం మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ నల్లగొండ తదితర మున్సిపల్ కమిషనర్లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారితో ప్రత్యేక అధికారి మాట్లాడుతూ పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని ఆయన కోరారు. ప్రజావసరాలను దృష్టిలో ఉంచుకొని పని చేయాలని కోరారని తెలిపారు.



## కుల సంఘాల భవనాలు, మినీ ఆడిటోరియం పనులను త్వరగా పూర్తి చేయాలి : సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్

మిర్యాలగూడ, జనవరి 28:- (వార్తమిర్రర్) : మిర్యాలగూడ పట్టణంలో నిర్మించిన కుల సంఘాల భవనాలు, కళాభారతి మినీ ఆడిటోరియంలో కనీస సౌకర్యాలు, మిగిలిన పనులు 20 రోజుల్లో పూర్తి చేసి ప్రజోపయోగానికి తీసుకు రావాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ మున్సిపల్ అధికారులను ఆదేశించగా పూర్తి చేస్తామనీ పేర్కొన్నారు. మంగళవారం ఆయన పట్టణంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవన్ ఎస్సీలకు, సంత్ సేవాలాల్, డి రాగ్యానాయక్ భవన్, మినీ ఆడిటోరియం కళాభారతిని ఆయన సందర్శించి పరిశీలించారు. ఆయా భవనాల్లో విద్యుత్? నీటి సరఫరా, మరుగు దొడ్లు, ఫర్నిచర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 20 రోజుల్లో పూర్తయెలా చర్యలు తీసుకోవాలని, ఆయా కులసంఘాలు, సాంస్కృతిక సంస్థలు కార్యక్రమాలు చేసుకునేలా ఏర్పాట్లు పూర్తి ఆయన కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, టిపిఎస్ అంజయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణలున్నారు.




## కొత్త రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మంత్రి సీతక్కకు వినతి

### రోడ్ల మరమ్మతులు మౌలిక సదుపాయాలపై మంత్రి సీతక్కతో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చర్చ

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ను మర్యాదపూర్వకంగా కలసిన కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి, గ్రామీణ నియోజకవర్గమైన మునుగోడులో జరుగుతున్న కొత్త రోడ్ల నిర్మాణము, రోడ్ల మరమ్మతులు, మౌలిక సదుపాయాల కల్పనపై మంత్రి సీతక్కతో చర్చించారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, అతిపెద్ద నియోజకవర్గం మునుగోడుకు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ నుంచి అధిక నిధులు మంజూరు చేయాలని మంత్రి సీతక్కకు విజ్ఞప్తి చేశారు, మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి, మంత్రి సీతక్క సానుకూలంగా స్పందిస్తూ మునుగోడు నియోజకవర్గ రోడ్ల అభివృద్ధికి, మౌలిక సదుపాయాలకు, తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలుస్తుంది

## పండుగ వాతావరణం లో రాష్ట్ర ఎలక్ట్రిసిటీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సంక్షేమ డైరీ ఆవిష్కరణ: వడ్లకొండ పరుశురామ్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 28... హైదరాబాద్.... పండుగ వాతావరణం లో తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సంక్షేమ డైరీ ఆవిష్కరణ జరిగిందని రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వడ్లకొండ పరశురాం పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం మింట్ కాంపౌండ్ వద్ద జరిగిన డైరీ ఆవిష్కరణ సందర్భంగా వడ్లకొండ పరశురాం మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమం కోసం తాను గత సంవత్సరాలుగా కృషి చేస్తున్నానన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే దిశగా తాను కృషి చేస్తున్నానన్నారు. ఉద్యోగస్తులందరూ ఐక్యంగా ఉంటేనే సమస్యలు సులభంగా పరిష్కారం జరుగుతాయని వెల్లడించారు. డైరీ ఆవిష్కరణకు హాజరైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# కమ్యూనికేషన్ గ్యాప్‌తో దెబ్బతింటున్న అనుబంధాలు

## మీ బంధాల కోసం కమ్యూనికేషన్ మెరుగుపరచుకోవాల్సిందే

## కమ్యూనికేషన్ గ్యాప్ వల్ల వచ్చే సమస్యలు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) జనవరి 28 : కమ్యూనికేషన్ గ్యాప్ ఇది చాలా చిన్నదిగా కనిపించే పెద్ద సమస్య. ఎన్నో అనుబంధాలను నిర్వీర్యం చేస్తుంది. సంబంధాలను దూరం చేస్తుంది. నిశ్శబ్దంగానే తీరం దాటని దూరాన్ని సృష్టిస్తుంది. ఏ అనుబంధమైనా నిలబడాలంటే ప్రభావంతమైన కమ్యూనికేషన్ ఉండాల్సిందే. మనసులోని భావాలు మనసులోనే ఉండిపోతే... అవి అక్కడే సమాధి అయిపోతాయి. మీ మనసులోని మాటను ఎదుటివారు తెలుసుకోలేరు. మీ బాధను అర్థం చేసుకోలేకపోవచ్చు. మీ ఆనందం, బాధ, వైరాగ్యం అన్నీ బయటికి చెబితేనే ఎదుటివారు అర్థం చేసుకుంటారు. ఈరోజు నుంచి మనసులో ప్రతిదీ మూట కట్టుకోకుండా మాట్లాడడం మొదలు పెట్టండి.

### కమ్యూనికేషన్ ఎందుకంత ముఖ్యం?

కమ్యూనికేషన్ చాలా ముఖ్యం. ఇది పరస్పర అవగాహనను పెంపొందిస్తుంది. నమ్మకానికి పునాది వేస్తుంది. జీవిత భాగస్వాముల మధ్య భావోద్వేగ సాన్నిహిత్యాన్ని పెంచుతుంది. ఆరోగ్యకరమైన సంబంధానికి కమ్యూనికేషన్ అనేది అత్యంత ముఖ్యమైన అంశం. కానీ ఎంతో మందికి ఈ విషయం తెలియక కమ్యూనికేషన్ గ్యాప్ తో సమస్యల బారిన పడుతున్నారు. ఒకరికొకరు దూరం అవుతున్నారు. ఎవరితోనైనా మాట్లాడుతున్నప్పుడు... వారు చెప్పేది వినకుండా మీరు ఫోన్లో మెసేజ్లు చేయడం, మధ్య మధ్యలో ఫోన్లు మాట్లాడడం వంటి పనులు మానేయండి. అలా చేయడం వల్ల ఎదుటివారి మనసు నొచ్చుకుంటోంది. మీరు కూడా అర్థవంతంగా సమాధానం ఇవ్వలేరు. మీతో ఏదైనా విషయం చెబుతున్నప్పుడు ఎదుటివారు చెబుతున్న దానిపైనా శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంది. స్నేహితులైనా, తల్లిదండ్రులైనా, భార్యాభర్తలైనా రాత్రి నిద్రపోయి ఉదయం లేచాక ఒకరినొకరు పలకరించుకోవడం చాలా అవసరం. గుడ్ మార్నింగ్ అనే ఒక మెసేజ్ లేదా ఒక మాట చెప్పడం వల్ల వారికి మీరు ఎంతో దగ్గరవుతారు. మీ స్నేహితుడు, మీ తల్లిదండ్రులు మాట్లాడేటప్పుడు మీరు పరధ్యానంగా ఉండకండి.. ప్రతిస్పందిస్తూ ఉండండి. శ్రద్ధతో వినండి. ఇలా చేయడం వల్ల మీరు ఎదుటివారికి ఎంతో విలువిస్తున్న విషయం వారి మనసుకే అర్థమవుతుంది.ఎవరైనా మీతో మాట్లాడుతున్నప్పుడు ఆ కమ్యూనికేషన్‌ను మరింత పెంచేందుకు ప్రయత్నించండి. ఎక్కడికక్కడ తెగ్గొట్టేయకండి. దీనివల్ల కమ్యూనికేషన్ గ్యాప్ ఏర్పడుతుంది. ఎదుటివారు చెబుతున్న విషయంపై ప్రశ్నలు అడగండి. మీ అభిప్రాయాలను పంచుకోండి. అంతేకానీ అవును లేదా కాదు అనే చిన్న సమాధానంతో సరిపెట్టకండి. ఇది ఆ కమ్యూనికేషన్‌ను అక్కడే ఆగిపోయేలా చేస్తుంది. విభేదాలు వచ్చినప్పుడు కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా చూసుకోవాలి. నిజానికి కమ్యూనికేషన్ గ్యాప్ వల్లే విభేదాలు వస్తాయని చెప్పుకునే వారు కూడా ఉంటారు. విభేదాల సమయంలో మీ స్వరం సానుకూలంగా ఉండేలా జాగ్రత్త పడండి. మాటలు దురుసుగా కాకుండా సరళంగా ఉండేలా చూసుకోండి.



### బాడీ లాంగ్వేజ్ ఇలా

కమ్యూనికేషన్ లో బాడీ లాంగ్వేజ్, ముఖ కవళికలు చాలా ముఖ్యం. అవి ఎంత పద్ధతిగా ఉంటే ఎదుటివారు కూడా మీరు ఇచ్చే వివరణను అంతే పద్ధతిగా స్వీకరిస్తారు. లేకుంటే అది సమస్యగా మారిపోయే అవకాశం ఉంటుంది. మీరు ఎప్పుడూ మీ స్థానంలోనే ఉండే కాదు... ఎదుటివారి స్థానంలో ఉండి కూడా ఆలోచించాల్సి ఉంటుంది. ఇది వారి బాధను, ఆవేదనను అర్థం చేసుకునే అవకాశాన్ని మీకు ఇస్తుంది. స్వేచ్ఛగా కమ్యూనికేషన్ చేసే పరిస్థితులను మీ స్నేహితులకు, తల్లిదండ్రులకు, జీవిత భాగస్వాములకు కల్పించండి. దీనివల్ల మీ మధ్య అనుబంధం సురక్షితంగా ఉంటుంది.

**తిరుమల శంకర్ రాయికల్ ప్రతినిధి**

# మందకృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం

# పద్మశ్రీ అవార్డు ఇస్తే ఓర్చుకోలేని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం

## బీజేపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమరెడ్డి



హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి (ఏలే భాస్కర్) : బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రాణిరుద్రమ రెడ్డి మాట్లాడుతూ.. జనవరి 26 నాడు రైతు భరోసా డబ్బులిస్తామని చెప్పి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలను మోసం చేశారు అని,ప్రజలు తిరగబడతారని, ప్రజల అటెన్షన్ డైవర్ట్ చేయడానికి పద్మ అవార్డుల అంశాన్నికాంగ్రెస్ నాయకులు తెరమీదకి తీసుకొచ్చారు అని రుద్రమరెడ్డి అన్నారు.రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సిఫారసు చేసిన పేర్లను కేంద్రం పరిగణలోకి తీసుకోలేదని అనడం సరికాదు అని ఆమె అన్నారు.కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడిన మాటలకు వివరణ ఇచ్చారు. పద్మ అవార్డుల అంశంపై నిప్పు పెట్టి అగ్గిరాజేసింది ఎవరు.. కాంగ్రెస్ పార్టీకి ఈ అంశం వెనకాల ఉన్న ఆంతర్యం ఏంటిది..పద్మ అవార్డులను గద్దర్ , అందెశ్రీ , గోరటి వెంకన్న లకు ఎందుకివ్వలేదని రేవంత్ రెడ్డి అంటున్నారు, కేవలం ముగ్గురు దళిత బిడ్డల పేర్లనే తీసుకొని విమర్శలు చేయడం వెనుక రేవంత్ రెడ్డి ఆంతర్యం ఏంటి..? మందకృష్ణ మాదిగకు కేంద్రప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ఇస్తే....ఓర్చుకోలేని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగ, మాల సామాజికవర్గాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తోంది అని ఆమె అన్నారు. ఇదే కాంగ్రెస్ పార్టీ, గాంధీ కుటుంబం ఎజెండా, భారతీయ జనతా పార్టీకి ఓటేస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారని, ఎస్సీ రిజర్వేషన్లను రద్దు చేస్తారని పార్లమెంటు ఎన్నికల ముందు రాజ్యాంగాన్ని చేతుల పట్టుకొని దేశం అంతా తిరిగిన రాహుల్ గాంధీ అబద్దపు ప్రచారంతో దళిత బిడ్డలను భయభ్రాంతులకు గురి చేశారు. భారతీయ జనతా పార్టీ మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎక్కడా కూడా రాజ్యాంగానికి, ఎస్సీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్న మందక్రిష్ణ మాదిగ కు ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ప్రధాని మోదీ ఎస్సీ వర్గీకరణ ప్రాసెస్ ను ప్రారంభించారు అని, మందకృష్ణ మాదిగ కు కేంద్ర ప్రభుత్వం జాతీయ అవార్డు ఇస్తే దళిత బిడ్డలు బిజెపి వైపు వెళ్తారని, కాంగ్రెస్ నాయకులు వారి మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఆటకెక్కించి, పెట్టుబడులను గాలికొదిలేసి, దళిత కార్డు వాడి పద్మ అవార్డులను రాజకీయం చేయాలని చూస్తే బండి సంజయ్ సిద్ధాంతం అనే కార్డు వాడారు.గద్దర్ , గోరటి వెంకన్న , అందెశ్రీ విషయంలో వ్యక్తిగతంగా వారిపట్ల గౌరవం ఉన్నది అని రుద్రమ రెడ్డి అన్నారు. మందక్రిష్ణ మాదిగ ఇప్పటివరకు ఒకటే సిద్ధాంతం కోసం కొట్లాడుతున్నారు. బండి సంజయ్ మాటలను వక్రీకరించి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు. మాది ఫెడరల్ స్ఫూర్తి అని అంటున్న రేవంత్ రెడ్డి ....తెలంగాణ రాష్ట్రంలోని నంది అవార్డులకు గద్దర్ అవార్డులు అని పేరు పెట్టారు. ఎవరి అభిప్రాయాలను తీసుకొని ఆ పేరు పెట్టారు అని ఆమె ప్రశ్నించారు. ఫెడరల్ స్ఫూర్తి మందికి ఉండాలి కానీ, మీకు మాత్రం ఉండొద్దు. డైవర్షన్ పాలిటిక్స్ ని నమ్మడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా లేరు. ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా భారతీయ జనతా పార్టీ మీవెంట పడుతది.

దళిత కార్డు, బహుజన కార్డు వాడి మమ్మల్ని బెదిరించడానికి చూస్తే... ఎవరూ కూడా భయపడడానికి సిద్ధంగా లేరని, రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలుసుకోవాలి అని రుద్రమ రెడ్డి అన్నారు. రాష్ట్ర అధ్యక్ష పదవి విషయంలో అధిష్టానమే నిర్ణయం తీసుకుంటది అని ఆమె అన్నారు.

# సమస్యలతో బతుకమ్మ కుంట బస్తీ వాసుల వెతలు...

# సత్వరమే పరిష్కరించాలని గ్రేటర్ హైదరాబాద్ అధికారులకు డిమాండ్

## దాసు సురేశ్ - వ్యవస్థాపక అధ్యక్షులు.. బీసీ రాజ్యాధికార సమితి



హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి (ఏలే భాస్కర్) : హైదరాబాద్ బస్తీలలో నివాసం ఉంటున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీల సమస్యలను పరిష్కరించే విధంగా బీసీ రాజ్యాధికార సమితి నిర్వహించిన 84 డివిజన్, బతుకమ్మ కుంట, అంబర్పేట్ బస్తీలో కొనసాగింది. ఈ బస్తీబాట ప్రోగ్రాంలో స్థానికులు అనేకమంది గ్రామ ప్రాంతాల నుంచి హైదరాబాద్ వచ్చి,స్థిరపడినామని తెలిపారు. ఇక్కడ నివాసం ఉంటున్నటువంటి ప్రజలకు రేషన్ కార్డులు లేవని, రేషన్ కార్డులు ఉన్న సక్రమంగా బియ్యం ఇవ్వడం లేదని, సబ్సిడీ గ్యాస్ రావడం లేదని, జీరో కరెంట్ బిల్లు ఇవ్వటం లేదని,కొంతమందికి ఆధార్ కార్డులు కూడా లేవని, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అప్లై చేసిన రాలేదని, గవర్నమెంట్ పాఠశాల ఉన్న అక్కడ టీచర్లు సమయానికి రావటం లేదని,జరీనా తమ పిల్లలకు నాణ్యమైన విద్య అందటం లేదని కన్నీటి పర్యంతమయ్యారు. ఓటర్ ఐడి లు కూడా లేవని, ఊరటి అండాలు,బి యాదమ్మ వాపోయారు.వీధి దీపాలు రావడం లేదు,విద్యుత్ సౌకర్యాలు సరిగా లేవు, వృద్ధాప్య పింఛన్లు, వితంతువు పింఛన్లు అర్హులైన వారికి కూడా అందటం లేదు.ప్రభుత్వ పథకాలు పూర్తిస్థాయిలో అందటం లేదు.యువతకు ఉపాధి పథకాలు లేవు. వీటితోపాటు మురుగునీటితో వరదలు వచ్చిన సందర్భంలో తీవ్ర ఇబ్బందులకు ఇక్కడ ప్రజలు గురవుతున్నారు. ఈ కార్యక్రమంలో బిసి రాజ్యాధికార సమితి వ్యవస్థాపకులు దాసు సురేష్ గారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి ప్రభుత్వం ప్రకటించిన విధంగా కాలుష్యాన్ని నివారించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.ప్రతి ఇంటికి ఆటోకానీ,ఎలక్ట్రిక్ కారు కానీ ఇచ్చి, మహిళలకు కుట్టు మిషన్లు దరిద్ర రేఖకు దిగువన ఉన్న ఉన్నటువంటి కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించి ప్రభుత్వాలు,ఆదుకోవాలని బీసీ రాజ్యాధికార సమితి దాస సురేష్ గారు అన్నారు. పై సమస్యల గురించి కమిషనర్ గారికి విజ్ఞప్తి చేయగా,డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్ గారు స్పందించి,ఉపాధికి అవకాశాలకు సంబంధించిన ప్రాజెక్ట్ ఆఫీసర్ రజిత మేడం గారిని సంప్రదించాలని,పరిశుభ్రతకు దోమలు,ఈగలకు తక్షణమే చర్య తీసుకుంటామని, హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు బండారు పద్మావతి, దుర్గేష్, హైమావతి, ,మరియు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలకు పరామర్శించి, ఆర్థిక సహాయం అందించిన

# ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ & టాస్క్ -సి ఓ ఓ. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



ఆమనగల్ ప్రతినిధి శివ వార్త మిర్రర్: కల్వకుర్తి మండలంలో పర్యటించిన సుంకిరెడ్డి రాఘవెందర్ రెడ్డి ... ఇటీవల రోడ్డు ప్రమాదాలలో మరణించిన తోటపల్లి గ్రామనికి చెందిన బంగారయ్య,మహేష్. మరియు నాగమ్మ గార్లలి కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలకు భరోసానిస్తూ అండగా ఉంటామని వారికీ ఆర్థిక సహాయం అందజేశారు... అదేవిధంగా వెంకటా పూర్ గ్రామనికి చెందిన మృతుడు మాయని నాగరాజు కుటుంబాన్ని పరామర్శించి వారికి కూడా భరోసాగా ఆర్థిక సహాయం అందించడం జరిగింది... అదే గ్రామానికి చెందిన అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నా పోతుగంటి బాబు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయంలి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఇలాంటి సంఘటనలు దురదృష్టకరమని వారి కుటుంబాలకు ఐక్యత ఫౌండేషన్ ద్వారా అండగా ఉంటామని తెలియజేశారు. సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రాజేష్ రెడ్డి , ,యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు అనిల్ గౌడ్,సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి ,మండల అధ్యక్షులు బాలరాజు,సీనియర్ అనిల్, రాజశేఖర్, శ్రీనివాస్ గౌడ్, శ్రీను,ఇస్తారి,శివ,రవి,అనిల్ కుమార్, సంతోష్ కుమార్,కిరణ్,శంకర్ నాయక్, పరమేష్, సంతోష్,సురేష్, నాయక్ శంకర్, మల్లేష్, మహేందర్ , శేఖర్,తదితరులు పాల్గొన్నారు



## ప్రజా వెలుగు 2025 నూతన క్యాలెండర్ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్

దేవరకొండ జనవరి 28 వార్త మిర్రర్ : నల్గొండ జిల్లా.ఎస్.పి .శరత్ చంద్ర పవర్ క్యాంపు కార్యాలయంలోప్రజా వెలుగు నూతన క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాలలో ప్రజల నుండి ప్రభుత్వాలకు ప్రభుత్వాల నుండి ప్రజలకు వారధిగా నిత్యం. సమాజంలో జరుగుతున్నటువంటి వార్తలను ఎప్పటికప్పుడు ప్రభుత్వాలకు ప్రజలకు ప్రజా వెలుగు పత్రిక ద్వారా అనేక వార్త కథనాలను ఎప్పటికప్పుడు ప్రచురణ చేస్తూ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను పరిష్కార దిశగా కథలాలను. పత్రికల్లో ప్రచురణ చేస్తూ ప్రజా గొంతుకగా ప్రజల ముందు ఉన్నటువంటి ప్రజా ఆదరణ పొందిన ప్రజా వెలుగు పత్రిక క్యాలెండర్ను. నల్గొండ జిల్లా ఎస్.పి.శరత్ చంద్ర పవర్ చేతుల మీదుగా వారి క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా. ప్రతినిధి.బుర్రి వెంకన్న జిల్లా రాములు తదితరులు పాల్గొన్నారు.



## మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

## ::: ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బొడ్డు శ్రవణ్ కుమార్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 28 : చౌటుప్పల్ మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో అభినవ్ అంబేద్కర్ మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు రావడం మాదిగ జాతికి ఎంతో గర్వకారణమని యాదాద్రి భువనగిరి జిల్లా బోయ లింగస్వామి అన్నారు. తనంతరం బస్టాండ్ ఆవరణలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. తనంతరం మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ రెండు తెలుగు రాష్ట్రాల్లో 30 సంవత్సరాలుగా అనేక సామాజిక ఉద్యమాలను సృష్టించి, ఉద్యమ ఫలాలను ప్రజలకు అందించిన గొప్ప వ్యక్తి అని ఆయన అన్నారు. ఆరోగ్య శ్రీ, వృద్ధాప్య, వికలాంగుల పింఛన్లు లాంటి పథకాలు రావడానికి మంద కృష్ణ మాదిగ కారణమని అన్నారు. కేవలం మాదిగల కోసమే కాకుండా సబ్బండ కులాల హక్కుల కోసం ఉద్యమించి, అనేక నిర్బంధాలను ఎదుర్కొన్న వ్యక్తని ఆయన అన్నారు. 30 సం,,రాల ఉద్యమ సూర్యుడికి పద్మశ్రీ రావడం యావత్ జాతి గర్విస్తుందని ఆయన అన్నారు. చౌటుప్పల్ అంబేద్కర్ ట్రస్ట్ చైర్మన్ బోయ రామచందర్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ బద్రి లింగయ్య, చింతల సాయిలు,సామాజిక ఉద్యమకారుడు కట్టెల లింగస్వామి,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొడ్డు శ్రవణ్ కుమార్ మాదిగ , ఉపాధ్యక్షులు చిమకండ్ల శ్రీనివాస్ మాదిగ, మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్ర శంకర్ మాదిగ, బోదుల యాదగిరి,ఎర్ర శ్రీధర్, ఎర్ర బన్నీ, కడుపు మధు, ఐ ఎన్ టి యు సి మున్సిపాలిటీ అధ్యక్షులు గణేష్, తదితరులు పాల్గొన్నారు..

## నేడు శ్రీ పాతాళ త్రికోణ మహా సుందరి ఆలయంలో హొమాలు



శంకర్‌పల్లి ,జనవరి: 28 : (వార్త మిర్రర్) : శంకర్‌పల్లి మండల పరిధిలోని పర్వేద అనుబంధ గ్రామమైన కొత్తగూడెంలో గల శ్రీ పాతాళ త్రికోణ మహా సుందరి ఆలయంలో పుష్య అమావాస్య సందర్భంగా నేడు (బుధవారం) 9 హొమాల పూజ కార్యక్రమం ఉంటుందని ఆలయ చైర్మన్ మాధవరెడ్డి తెలిపారు. ఉదయం మొదటి హొమం గం. 9.45 నుండి తొమ్మిదవ హొమం రాత్రి గం. 10.30 వరకు ఉంటుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని, అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలని చైర్మన్ కోరారు.



## మిర్యాలగూడలో బైక్ రేసింగ్ నిర్వస్తున్న యువతపై తీవ్ర చర్యలు తప్పవు

### డి.ఎస్.పి రాజశేఖర్ రాజు

మిర్యాలగూడ జనవరి 28:-( వార్త మిర్రర్) : మిర్యాలగూడ పట్టణంలోని నార్కట్ పల్లి - అద్దంకి రాష్ట్ర రహదారిపై ఈదులగూడ చౌరస్తా నుండి హనుమాన్ పేట వరకు బైక్ రేస్ నిర్వ హిస్తున్న యువకులను గుర్తించి చర్యలు తీసుకు ంటామని మిర్యాలగూడ డిఎస్పీ కే. రాజశేఖర్ రాజు హెచ్చరించారు. మంగళవారం స్థానిక రూరల్ పోలీసు స్టేషన్ తనిఖీ చేసిన అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ ఒన్ టౌన్ స్టేషన్ పరిధిలో ఉన్న ఈ రోడ్డుపై నిఘా పెట్టనున్నామని ఆయన తెలిపారు. బైక్ రేస్ చేయడం వల్ల ప్రమాదాలకు గురయ్యే ప్రమాదం ఉంటుందని ఆయన అన్నారు. అక్రమ ఇసుక, పిడిఎస్ బియ్యం రవాణాను అరికట్టామని తెలిపారు. ఆయన వెంట రూరల్ సీఐ కె. వీరబాబు, ఎస్ఐలు పి.లోకేష్, చల్ల వెంకటేశ్వర్లు ఉన్నారు.